నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు | నంద్యాల

శుక్రవారం | 18 అక్టోబరు 2024 | పేజీలు 8






తుఫానుతో పొంగి ప్రవహిస్తున్న

# రాజోలి ఆనకట్ట



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ఇటీవల జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు నుండి భారీగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని రాజోలి ఆనకట్ట వద్ద కుందూ నదికి వరద పెరిగి ఉధృతంగా ప్రవహిస్తుంది. మంగళవారం నుండి 11,210 క్యూసెక్కుల నీటితో ప్రవహిస్తున్న కుందూ నదికి జిల్లాలోని నంద్యాల, బనగానపల్లె, మిగతా 2లో

వాల్మీకి మహర్షి రచించిన రామాయణం

# సమస్త మానవాళికి ఆదర్శం

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి



శ్రీవాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

శ్రీవాల్మీకి రచించిన రామాయణం కుటుంబాలకు ఆదర్శంగా నిలుస్తుందని..రామాయణంలోని మహాకావ్యాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. గురువారం శ్రీవాల్మీకి మహర్షి జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న మహాకవి వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ముస్తాఫా అహమ్మద్ తదితరులు పూలమాలలు వేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని అందరి సమక్షంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కుటుంబం ఎలా ఉండలి, సత్ప్రవర్తనతో ఎలా మెలగాలి, సమాజం ఒక సన్మార్గంలో నడవడానికి ఎటువంటి ఆచరలు ఉన్నాయన్న మిగతా 2లో

# మహనీయుడు వాల్మీకి మహర్షి

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా



నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** ఆదికావ్యం రామాయణాన్ని మానవాళికి అందించిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష కొనియాడారు. గురువారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వేటగాడైన రత్నాకరుని నుంచి మహర్షి వాల్మీకిగా మారిన తీరును వివరించారు. వారి జీవిత చరిత్ర ఆధారంగా ఏ పనిచేయాలి, ఏ పని చేయకూడదని తెలుస్తుందన్నారు. మిగతా 2లో



కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు

ప్రజా పరిపాలన

# టీడీపీతోనే సాధ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** ప్రజా పరిపాలన టీడీపీతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి అన్నారు. గురువారంనాడు పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు కార్యక్రమాన్ని బనగానపల్లె మండల పరిధిలోని కైప గ్రామంలో అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి మిగతా 2లో

- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బీసీ.జనార్థన్‌రెడ్డి
- కైప గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి
- బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి భూమి పూజ



భూమిపూజ చేసి పనులు ప్రారంభిస్తున్న మంత్రి బీసీ.జనార్థన్‌రెడ్డి

# గ్రామ రెవెన్యూ అధికారి ఎవరూ..?

- గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించేవారేరి..
- గ్రామంలో నెలకొన్న సమస్యలు ఎక్కడివక్కడే
- జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరుతున్న బుక్కాపురం గ్రామ ప్రజలు



**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని బుక్కాపురం గ్రామానికి సంబంధించిన గ్రామ రెవెన్యూ అధికారి ఎవ్వరో తెలియడంలేదు. దీంతో గ్రామానికి సంబందించిన, గ్రామ ప్రజలకు చెందిన సమస్యలు ఎక్కడివక్కడే నిలిచిపోవడంతో గ్రామప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. అస్సలు గ్రామానికి రెవెన్యూ అధికారి అంటూ ఉంటే ప్రజల సమస్యలు విన్నవించుకోవడానికి కూడా అధికారి లేకపోవడంతో రెవెన్యూ, పొలాలకు సంబందించిన వివిధ రకాల సమస్యలతో గ్రామస్తులు ఇబ్బందులు మిగతా 2లో

ఎనిమిది మంది పై

# ఛీటింగ్ కేసు నమోదు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నకిలీ బ్యాంక్ చలానాలు ఇచ్చిన 8మందిపై ఛీటింగ్ కేసు నమోదైంది. కర్నూలుకు చెందిన వెంకన్న నుంచి ఖమ్మంకు చెందిన మనోహర్, విజయలక్ష్మి, సురేష్, వేణు, సునిత, భద్రచాలంకు చెందిన నాగసుధీర్, మిగతా 2లో

సూర్య


# గ్రామ రెవెన్యూ అధికారి ఎవ్వరు..?

(మొదటి పేజి తరువాయి)

పడుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్‌కార్డులు, పించన్లు, కుల ధృవీకరణ, మరణ ధృవీకరణ పత్రాలు, అడంగళ్, 1బి, పట్టాదారు పాసుపుస్తకాలను తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నామంటూ గ్రామస్తులు వాపోతున్నారు. గతంలో బుక్కాపురం గ్రామ రెవెన్యూ అధికారి బదిలీ కావడంతో పుల్లగుమ్మి గ్రామ రెవెన్యూ అధికారి తిమ్మయ్యను బుక్కాపురంకు బదిలీపై వెళ్ళినా కూడా అధికారి జాడ నేటికి కానరాకపోవడం విశేషం. రెవెన్యూ అధికారి తిమ్మయ్య తనకు ఉన్న పలుకుబడిని ఉపయోగించి బుక్కాపురం నుండి డిప్యూటేషన్‌పై కర్నూలులో ఉంటున్నట్లు సమాచారం. కావున జిల్లా రెవెన్యూశాఖ అధికారులు కాస్త జోక్యంచేసుకొని బుక్కాపురం గ్రామానికి రెగ్యులర్ రెవెన్యూ అధికారిని నియమించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# తుఫానుతో పొంగి ప్రవహిస్తున్న రాజోలి ఆనకట్ట

(మొదటి పేజి తరువాయి)

ఆళ్ళగడ్డ, అహోబిళం ఏగువ ప్రాంతాలలో భారీగా వర్షాలు కురుస్తుండటంతో బుధవారం నుండి 14,101 క్యూసెక్కుల నీటి ప్రవాహం పెరగటంతో, కుందూ నది ప్రవాహం మాములు కంటే అధికంగా పెరిగి ఉధృతంగా ప్రవహిస్తున్నట్లు ఏఈ జమాల్వలి తెలిపారు. కురుస్తున్న బారీ వర్షాలను దృష్టిలో ఉంచుకోని రాజోలి ప్రాజెక్టు నుండి కెసి ఆయుకట్టుకు 500ల నుండి 392 క్యూసెక్కులకు తగ్గించి సాగు నీటిని విడుదల చేశామన్నారు. అలాగే చాపాడు ఛానల్ కు 140 క్యూసెక్కుల నుండి 72కు తగ్గించి సాగు నీటిని విడుదల చేశామన్నారు.

# ఎనిమిది మందిపై ఛీటింగ్ కేసు నమోదు

(మొదటి పేజి తరువాయి)

సరపకు చెందిన రామక్రిష్ణ, విజయ్‌కుమార్, మహబూబాద్‌కు చెందిన రమేష్‌లు మసాలాలు కొనుగోలు చేశారు. వాటికి సంబంధించి డబ్బులను చెల్లించినట్లు రూ.26లక్షల చలానాలు అందజేశారు. చలానాలు నకిలీ అని తెలిసిన బాధితుడు ఈ నెల 7వతేదీన జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం ఎస్పీ ఆదేశాల మేరకు 4వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

# మహనీయుడు వాల్మీకి మహర్షి

(మొదటి పేజి తరువాయి)

కృషి ఉంటే మనుషులు రుషులు అవుతారని లోకానికి చాటి చెప్పారన్నారు. రామాయణ మహాకావ్యం ద్వారా ధర్మబద్ధంగా ఎలా జీవించాలి అని మానవాళికి మార్గదర్శనం చేసిన ఆదికవి మహర్షి వాల్మీకి అని కలెక్టర్ కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని అధికారంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. వాల్మీకుల అభివృ ద్ధికి రాష్ట్రప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు.అనంతరం అంతర్జాతీయ పారా ఒలింపిక్ క్రీడల్లో ప్రతిభ కనబరచిన రామాంజనేయులు, నేషనల్ జూనియర్ వెయిట్‌లిఫ్టింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వీరేష్‌ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌బాబు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హోంగార్డు కమాండెంట్ మహేష్, ఏపీ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఫైనాన్షియల్ డైరెక్టర్ రామాంజనేయులు, ఏపీ సివిల్ సప్లయ్ డైరెక్టర్ మహేష్‌నాయుడు, టూరిజండైరెక్టర్ ముంతాజ్, నాయకులు కప్పట్రాళ్ల బొజ్జమ్మ, కుబేరస్వామి, సత్రం రామక్రిష్ణ, నక్కలమిట్ట శ్రీనివాసులు, గడ్డం రామక్రిష్ణ, వినోద్‌కుమార్, శ్రీనివాసులునాయుడు, సాంబశివరావు, మండ్ల శేఖర్, రవిశంకర్‌నాయుడు, చౌడప్పనాయుడు, శ్రీనివాసనాయుడు, వీరాంజనేయులు, బత్తుల లక్ష్మికాంతయ్య, మల్లికార్జునాయుడు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు దొరకని అద్దె గదులు

**-గోనెగండ్లలో ఒక్క దుకాణం మాత్రమే ప్రారంభం**

**గోనెగండ్ల ,మేజర్ న్యూస్:** గోనెగండ్ల మండలంకు మూడు మద్యం దుకాణాలు మాత్రమ మంజూరుయ్యాయి కాని వాటి ఏర్పాటు దుకాణాలు ఆ మద్యం వ్యాపారులకు దొరకడం లేదు. దీంతో ఆ దుకాణాలు దక్కించుకున్న నాయకులు తలపట్టుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుకూడా ఉన్న దుకాణాలు కావాల్సి ఉంది. దీంతో ఆ లాంటి దుకాణాల కోసం అన్వేషణ మొదలు పెట్టారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మండలంలోని ఏ గ్రామంలోనైన మద్యం దుకాణం దక్కించుకున్న వ్యక్తితనకు అనుకూలమైన చోట దుకాణంను ఏర్పాటు చేసుకోవచ పనని ప్రభుత్వం ప్రకటించింది. అందులో బాగంగా వ్యాపారులు ఎక్కడ అయితే వ్యాపారం బాగా జరుగుతుంది. అక్కడ పెట్టెందుకు ప్రయత్ని స్తున్నారు. అయితే బుధవారం సాయం త్రం గోనెగండ్లలో ఒక దుకాణం ప్రారంభమైంది. ఇంకా రెండు దుకాణాలకు గదులు దొరకడం లేదు.

**నిబంధనలు ఇవీ :** మద్యం దుకాణాలను ప్రభుత్వ విద్యసంస్థలకు, ప్రభుత్వ ఆసుపత్రులకు, ప్రార్థనమందిరాలకు వంద మీటర్ల దూరంలోపు ఏర్పాటు చేసుకోరాదు. జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల దూరం వరకు దుకాణాలను ఏర్పాటు చేయరాదు. హైవే రోడ్డు పై మద్యం దుకాణం ఉన్నట్లు బోర్డులన ఏర్పాటు చేయరాదు. 20వేల కంటే జనాబా తక వ ఉన్న గ్రామాలలలో రాష్ట్ర హైవేకు 220 మీటర్ల దూరంలో దుకాణం ను ఏర్పాటు చేసుకోవచ్చును. ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మకాలు జరపాలి.

**గోనెగండ్ల నుంచి రూ.1.48 కోట్లు ప్రభుత్వంకు ఆదాయం:** మండలపరిధిలో 3 దుకాణాలకు గాను 74 మంది దరఖాస్తు చేసుకున్నరు. ప్రతి ఒక్కరు ఒక టోకన్కు రూ. 2 లక్షలు చెల్లించారు. ఈ ప్రకారం రూ.1.48 కోట్లు దరఖాస్తుల వల్ల ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. వీరిలో ముగ్గరికి లాటరీ ద్వార దుకాణాలు వచ్చాయి. గోనెగండ్ల కు చెందిన టీడీపీ నాయకునికి రెండు దుకాణాలు, బెళగల్ కు చెందిన ఒక వ్యక్తికి మరో దుకాణం లాటరీ ద్వార వచ్చాయి. బుధవారం రోజు దుకణాలను ఏర్పాటు చేయాల్సి ఉండటంతో ఎక్సైజ్ శాఖ వారు లైసెన్ దారులకు తాత్కాలిక లైసెన్ల ను జారీ చేసినట్లు సంబంధించి అధికారులు తెలుపుతున్నారు వారం లోపు దుకాణాలను పరిశీలించి రెండేళవ పాటు దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఇవ్వనున్నారు.

# ప్రజా పరిపాలన టీడీపీతోనే సాధ్యం

(మొదటి పేజి తరువాయి)



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

హాజరయ్యారు. వారు గ్రామానికి చేరుకోగానే గ్రామ టీడీపీ నాయకులు రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలతో భారీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజా పరిపాలన ఒక్క తెలుగుదేశంతోనే సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. నాడు పంచాయితీరాజ్ వ్యవస్థను వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని నేడు చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కేవలం 100రోజుల్లోనే పురోగతి సాధించామని తెలిపారు. ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాలను కూడా వీలైనంత త్వరగా ప్రారంభిస్తామని రానున్న దీపావళి రోజు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వైకాపా నాయకులు అధికారంలోకి



బురదమయంగా మారిన రోడ్డును పరిశీలిస్తున్న మంత్రి బీసీ

వచ్చాక ఎన్ని రోజులకు సంక్షేమ పథకాలు అందించారో తెలుసుకోవాలన్నారు. అప్పుడే టీడీపీ ప్రభుత్వం మీద వ్యతిరేకత మొదలైందని సంక్షేమ పథకాలు అందివ్వడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కైప గ్రామం నుండి సంకలాపురం వరకు సీసీ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి 1.80లక్షలు నిధులతో భూమి పూజ కార్యక్రమం చేశారు. అలాగే కైప గ్రామంలో రోడ్లు, డ్రైనేజి నిర్మాణానికి 40లక్షల రూపాయలు కేటాయించారని తెలిపారు. బనగానపల్లె అభివృద్ధి పనులకు 25కోట్లు, డిఎం.ఎఫ్ నిధులు 20కోట్లు, ఆర్.అండ్.బి రోడ్లకు 500కోట్ల నిధులు మంజూరయ్యాయని పనులను త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామన్నారు. అభివృద్ధి మౌళిక వసతులు ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

# వాల్మీకి మహర్షి రచించన రామాయణం సమస్త మానవాళికి ఆదర్శం

(మొదటి పేజి తరువాయి)

విషయాలు రామాయణంలో చక్కగా పేర్కొన్నారని వీటన్నింటిని ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు వాల్మీకి జయంతిని పురస్కరించుకుని దేశమంతా రామాలయంలోని శ్లోకాలను పఠిస్తూ శోభాయాత్ర జరుపుకోవడం శుభపరిణామం అన్నారు.

**జీవితంలో మనిషి ఎలా ఉండాలో నేర్పిన రామాయణం:** రామాయణం లిఖించిన శ్రీవాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకుని నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పూలమాల వేసి పూజలు చేశారు. అలాగే దేవనగర్‌లోని వాల్మీకి మహర్షి ఆలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ శ్రీ వాల్మీకి రచించిన రామాయణం ఒక మహాకావ్యమని అందులోని వాక్యాలు కుటుంబాన్ని ఎలా తీర్చిదిద్దుకోవాలో, కుటుంబ పాలన ఎలా ఉండాలో, మనిషి ఎలా ఉండాలో తెలియజేసిన గొప్ప గ్రంథం అన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని యువనేత నారా లోకేష్ గత పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ఒక పండుగ లాగా నిర్వహించిన సంతోషించదగ్గ విషయమన్నారు. రామా



శ్రీవాల్మీకి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న కలెక్టర్ రాజకుమారి

యణంలో మానవీయ కథనాలను ప్రపంచానికి అందించిన ఆదికవి శ్రీవాల్మీకి మహర్షి అన్నారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మాబున్నిసా, కమిషనర్ నిరంజన్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి, టీడీపీ కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్‌లాల్ నాగార్జున, జైనాబి, శ్రీదేవి, జాతీయ వాల్మీకి పోరాట సమితి ఉపాధ్యక్షులు బోయ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గోవిందనాయుడు, రమణ, పరమటూరు శేఖర్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వేలలో జరిగిన తప్పులను సరిదిద్దేందుకు గ్రామ సభలు

**-18 నుంచి నవంబరు 6వరకు**



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కుమారస్వామి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** భూరీసర్వేలలో జరిగిన తప్పులను సరిదిద్దేందుకు ఆయా గ్రామాలలో గ్రామసభలు ఈనెల18 నుంచి నవంబరు 6 వతేది వరకు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ కుమారస్వామి తెలిపారు. గురువారం మండల వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోనెగండ్ల మండలంలోని 13 గ్రామాలలో ఇప్పటి వరకు రీసర్వేలు పూర్తి అయ్యాయని అయితే అందులో తప్పులుజరిగినట్లు ఆయాగ్రామాల రైతులు ఫిర్యాదు చేయడంతో మళ్లి గ్రామ సభలు నిర్వహించి ఆ తప్పులను సరిచేయనున్నట్లు ఆయన తెలిపారు. 18న ఎర్రబాడు, 19న హెచ్ కైరవాడి, 22న ఐరన్బండ, 23న కులుమాల, 24 కున్నూరు, 25న లింగందిన్నె, 26న నెరుడుప్పల, 29న వేముగోడు, 30న బీ అగ్రహారం, నవంబరు1న తప్పనూరు, 2న బైలుప్పల, 5న పెద్దమరివీడు, 6న అలువాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నామని తప్పులు జరిగినట్లు అనుమానం ఉన్న రైతులు గ్రామసభలలో ఫిర్యాదు చేస్తే సరిచేస్తామని తహసీల్దార్ అన్నారు.

# ఘనంగా శ్రీవాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** శ్రీరాముడిలాంటి మహనీయుడి చరిత్రను మానవాళికి అందించిన గొప్ప వ్యక్తి, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన రామాయణ రచయిత ఆదికవి శ్రీశ్రీశ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు గురువారం వెల్దుర్తి పాతబస్టాండ్‌లోని శ్రీవాల్మీకి మహర్షి విగ్రహం వద్ద మండల వాల్మీకి సేవా సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వాల్మీకి మహర్షి విగ్రహానికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వాల్మీకి సేవా సంఘం అధ్యక్షులు గోపినాథ్‌నాయుడు, వాల్మీకి నాయకులు రామచంద్రనాయుడు, వెంకట్‌నాయుడు, బోయపాటి శ్రీనివాస్, రామకృష్ణ, గురుస్వామి, హరిసింహనాయుడు, వెంకట్‌నాయుడు, ప్రతాప్‌నాయుడు, హరికృష్ణ, బ్యాంక్ హరి, రామకృష్ణరాజు, దుర్గనాయుడు, ఆకాష్, రామానాయుడు, చిరు, రవి, బాలస్వామి, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.



# రైతుల కోసమే ప్రత్యేక రెవెన్యూ సదస్సులు



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రీ సర్వే పూర్తయిన 12 గ్రామాలలో ని రైతుల కోసమే ప్రత్యేక రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ విద్యాసాగర్ గురువారం తెలిపారు. తాసిల్దార్ విద్యాసాగర్,రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ షర్మిలా రెడ్డి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, మండల సర్వేర్, సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారితో తహసీల్దార్ మాట్లాడుతూ రీ సర్వే పూర్తయిన గ్రామాలలో రైతులకు వచ్చిన సమస్యలను గుర్తించి రెవెన్యూ శాఖ తరపున పరిష్కారమ్ చూపెట్టాలని అన్నారు. 18వ తేదీ శుక్రవారం తిప్పాయపల్లె, 19వ తేదీ ఎన్ కొంతలపాడు గ్రామం , 22వ తేదీ లొద్ది పల్లె గ్రామం, 23వ తేదీ హుస్సేనాపురం, 24వ తేదీ కేతవరం, 25వ తేదీ పాలకొలను,26వ తేదీ గుట్టపాడు, 29వ తేదీ కన్నమడకల, 30వ తేదీ శకునాల,1/11/2024 వ తేది సోమయాజులపల్లె, 2/11/2024 వ తేది ఉయ్యాలవాడ, 5/11/2024 వ తేది ఉప్పలపాడు గ్రామాలలో నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని గ్రామాల్లోని రైతులు సద్వినియోగం చేసుకోని వారి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.

### ఆర్‌యూ రిజిస్ట్రార్‌గా

# విజయ్‌కుమార్‌నాయుడు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాయలసీమ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా డాక్టర్ బోయ విజయ్‌కుమార్‌నాయుడు గురువారం వర్సిటీలో బాధ్యతలు స్వీకరించారు. కడప యోగివేమన విశ్వవిద్యాలయంలోని మెటీరియల్ సైన్స్, నానోటెక్నాలజీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనను ప్రభుత్వం ఆర్‌యూ రిజిస్ట్రార్‌గా నియమిస్తూ వీసీ ఆచార్య ఎన్‌టికె.నాయక్



బాధ్యతలు స్వీకరిస్తున్న విజయ్‌కుమార్‌నాయుడు

ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన ఆర్‌యూ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టారు. జిల్లావాసిగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో విద్యాభి వృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం ఆచార్యులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం



భూమిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్ధే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ మునిస్వామి, ఎంపీటీసీ మహబూబ్‌బాష అన్నారు. గురువారం కల్లూరు మండల పరిధిలోని దొడ్డిపాడు గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌ఏఈ రవిమోహన్‌రెడ్డి, ఈవోఆర్డీ నగేష్, ఏపీవో మద్దిశ్వరమ్మ, టీఏ రాజేష్, వీఆర్వో రాజు, పంచాయతీ కార్యదర్శి సంజీవరావు, ఎఫ్‌ఏ గరిబ్‌బాష,, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామ సభలల్లో భూ సమస్యలు పరిష్కరించుకోండి

**కోడుమూరు, మేజర్ న్యూస్ :** ఈ నెల 18నుండి మండలంలోని గ్రామాలల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటేష్ నాయక్ బుధవారం తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన రీసర్వే లో ఉత్పన్నమైన భూతగాదాలు జాయింట్ యల్పియమ్ ఖాతాల సవరణ, భూ వ్యత్యాసాలు వంటి సమస్యలు పరిష్కారం చూపేందుకు గ్రామ సభలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కోడుమూరు 5 గ్రామాలల్లో రీసర్వే పూర్తయిందని వాటి కారణంగానే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రేపు ఆమడగుంట్ల గ్రామంలోని సచివాలయం దగ్గర ఉదయం 10 గంటల నుండి గ్రామ సభ,శనివారం వర్కురు,మంగళవారం పులకుర్తి,బుధవారం ముడుమలగుర్తి, గురువారం అనుగొండ గ్రామ సచివాలయం దగ్గర గ్రామసభలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ గ్రామసభ లల్లో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్,విఆర్వోస్,సర్వేయర్, సచివాలయం సర్వేయర్ మొదలగు అధికార్లు హాజరువుతారు.

# పల్లె పండుగతో గ్రామాలకు వెలుగులు

### - టీడీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాలకు అభివృద్ధి జరుగుతుందని టీడీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి అన్నారు. గురువారం మంత్రాలయం మండల పరిధిలోని మాలపల్లి, సుంకేశ్వరి, చౌళహళ్ళి, మాలపల్లి గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఆ మూడు గ్రామాల్లో రూ.48లక్షలతో నిర్మించనున్న సిసిరోడ్లకు భూమి పూజ చేశారు. ఆయా గ్రామాల్లో ఉన్న వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ లక్ష్మయ్య, చావిడి వెంకటేష్, గోపాల్‌రెడ్డి, నరసింహులు, చంద్ర, శ్రీకృష్ణ, రచ్చుమర్రి హనుమంతు, తిమ్మప్ప, శ్రీరాములు, నరసింహ చారి, ఆటో హనుమంతు, ముత్తురెడ్డి, ఎంపిడిఓ శోభారాణి, పంచాయతీరాజ్ ఏఈ మల్లయ్య, ఏపిఓ తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్లకు భూమి పూజ చేస్తున్న టీడీపీ నాయకులు

### ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు

# రెండు రోజుల శిక్షణ

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గ్రామపంచాయతీ ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లకు రెండు రోజులపాటు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాసులు గురువారం తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈనెల 18వ తేదీ 19వ తేదీ నిర్వహిస్తున్నామని పంచాయతీరాజ్ చట్టం గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యము వ్యర్థాల నిర్వహణ త్రాగునీటి సరఫరా గ్రామపంచాయతీ ఆస్తులు వీధి దీపాలు పంచాయతీల ఆర్థిక నిర్వహణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా చేపడుతున్న సామాజిక సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి శిక్షణ ఇస్తారని తెలిపారు.




# నగల్లపాడులో పిడుగుపాటు



నగల పాడులో పిడుగుపాటుతో దెబ్బతిన్న అరుగు



నగల పాడులో జీవి చెట్టు సమీపంలో పడిన పిడుగు ఆనవాలు

**చాగలమర్రి:, మెజర్‌న్యూస్ :** మండలంలో బుధవారం రాత్రి నుండి ఉరుములు, మేరుపులతో భారీ వర్షం కురుస్తుంది. దీంతో మండలంలో 26.2 మి.మిల వర్షపాతం నమోదైంది. బుధవారం తెల్లవారుజామున పెద్ద శబ్దాలతో ఉరుములు, మేరుపులు మేరుస్తుడటంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఇదే సమయంలో మండలంలోని నగళ్ళపాడు గ్రామం వద్ద జాతీయ రహదారి పక్కనే ఉన్న శ్రీహజ్రత్ ఇమాంవలి దర్గా ఏదురుగా ఉన్న జివి వృక్షం అడుగు భాగాన్ని తాకి భూమి క్రింది భాగానికి చోచ్చుకొని వెళ్లింది. పిడుగు తీవ్రతకు చెట్టు క్రింది భాగంలో తోలు వలచినట్లుగా ఆనవాళ్ళు ఏర్పడి, చెట్టు క్రింద ఉన్న లావుపాటి అరుగు బండలు తునాతునకలయ్యాయి. సమీపంలో ఉన్న విద్యుత్తు తీగలు పిడుగుపాటుకు కాలిపోగా, ట్యూబ్లోట్ పగిలిపోయింది. అంతే కాకుండా చెట్టు సమీపంలోనే ఉన్న టి. బంకులో నిద్రిస్తున్న లక్ష్మీఓబులేసు, నాయబ్రసూల్ అను వ్యక్తులకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఈ సంఘటనతో ఉలిక్కిపడిన గ్రామస్తులు పిడుగు ఎక్కడ పడిందో అర్ధంకాక పోవడం విశేషం. తెల్లవారిన తరువాత విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు తండోపతండాలుగా సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను తెలుసుకున్నారు.

# మద్యం బాటిళ్లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

**కర్నూలు క్రైమ్,మేజర్‌న్యూస్:** నగర శివారులోని పంచలింగాల చెక్‌పోస్టు వద్ద అక్రమంగా తరలిస్తున్న తెలంగాణ మద్యాన్ని పట్టుకున్నట్లు కర్నూలు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ చంద్రహాస్ తెలిపారు. పంచలింగాల వద్ద తనిఖీలు నిర్వహిస్తుంగా గురువారం గాయత్రి ఎస్టేట్‌కు చెందిన సత్తన్న అక్రమంగా 48మద్యం బాటిళ్లు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి మద్యంబాటిళ్లతోపాటు ఒక టూవీలర్ సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో చెక్‌పోస్టు సిబ్బంది సన్మానించారు.

# బదిలీల్లో ఎస్పీ పారదర్శకత పాటించారు



వై.నాగరాజు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లాలో జరిగిన పోలీసుల బదిలీల్లో జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ పారదర్శకంగా వ్యవహరించారని పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు వై.నాగరాజు అన్నారు. జిల్లాలోని పోలీసు సబ్‌డివిజన్ అధికారులకు వారి సబ్‌డివిజన్ పోలీసు సిబ్బందికి, వారికి ఇచ్చిన ఆప్షన్స్‌లలో వారు కోరుకున్న పోలీసుస్టేషన్లకు అనుగుణంగా బదిలీపై వెళ్లడానికి జిల్లా ఎస్పీ వెసలుబాటు కల్పించారన్నారన్నారు. జిల్లా పోలీసు సిబ్బంది అందరికీ సముచిత న్యాయం చేశారన్నారు. జిల్లా పోలీసుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# అకాల వర్షాలతో కూలిపోయిన ఇళ్లు



చికిత్స పొందుతున్న వృద్ధురాలు

**అవుకు, మేజర్‌న్యూస్ :** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల మండల కేంద్రమైన అవుకులోని 12వ వార్డులో ఒక మట్టిమిద్దె కూలి సుబ్బమ్మ అనే మహిళకు గాయాలయ్యాయి. పరిస్థితి తెలిసిన వెంటనే తహశీల్దార్ సువర్ణాదేవి సంఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి వృద్ధురాలిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తమై తరలించారు. అలాగే అకాల వర్షాలతో కొండమీది గ్రామాల్లో దాదాపు 300లకు పైగా ఎకరాల్లో వేసిన పొగాకు పంట పూర్తిగా మునిగిపోయి రైతులు నష్టాలపాలయ్యారు. అలాగే మండలంలోని శివవరం గ్రామం వద్ద పాలేరువాగు పొంగిపొర్లుతుండటంతో ఆ గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ గ్రామం దాటి వెళ్లడానికి రాకపోకలకు కూడా ఇబ్బంది కలుగుతోందని ఎవ్వరూ అటువైపు వెళ్లవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. మండలంలో ఈ అకాల వర్షాల వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**కోడుమూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ది సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22/ వ తేదిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆనంద్ రాజకుమార్,కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతిలు గురువారం తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభం అయ్యే జాబ్ మేళాలో యంగ్ ఇండియా, సన్ కిసాన్, అగ్రి అండ్ కో కంపెనీవారు హాజరువుతారని చెప్పారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతీ యువకులు 10,వ తరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ,పిజి పూర్తిచేసి 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల నిరుద్యోగులు అర్హులు అన్నారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయినా నిరుద్యోగులకు రు 10/వేల నుండి 15/వేల రూపాయలు జీతా లను కంపెనీవారు అందిస్తారని చెప్పారు. ఇంటర్యూలకు హాజరయ్యే నిరుద్యోగులు విద్యార్హత పత్రాలు, మార్క్ లిస్ట్, ఆధార్ కార్డు జిరాక్స్, రెండు ఫోటోలు, రేజ్యూమ్ పేపర్ తో హాజరువ్వాలని,సమాచారం కొరకు సెల్ నంబర్ 8374376305 ను సంప్రదించాలని తెలిపారు.



వాల్మీకి విగ్రహానికి పూలమాల వేస్తున్న వీరభద్ర గౌడ్

## వాల్మీకులు ఆర్థిక, రాజకీయాల్లో రాణించాలి

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వాల్మీకులు ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించాలని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. గురువారం ఆలూరులో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకులకు న్యాయం జరగాలంటే టిడిపి తోనే సాధ్యమని ఎస్టీలోకి చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేశారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముద్ద రంగయ్య, నెట్టేప్ప, సూరి, శివ, రామాంజనేయులు, శేఖర్, బాలరాజు లు పాల్గొన్నారు.

### బాలికల గురుకులంలో పనిచేసే
## పురుష ఉపాధ్యాయులను బదిలీ చేయాలి

**– గిరిజన ఉద్యోగుల సంక్షేమం సంఘం జిల్లా నాయకులు జవహర్ నాయక్**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో పనిచే సే పురుష ఉపాధ్యాయులు, సిబ్బంది, వార్డెన్‌లను వెంటనే బదిలీ చేయాలని గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జవహర్ నాయక్ అధికారులను కోరారు. గురువారం జవహర్ నాయక్ పాత్రికేయులతో మాట్లాడుతూ బైర్లూటి చెంచుగూడెంలో బాలికల గురుకుల పాఠశాలలో పురుష ఉద్యోగులు పనిచేస్తున్నారని, దీని వల్ల బాలికలతోపాటు మహిళ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి పురుష పాధ్యాయులు, ఉద్యోగులను బదిలీ చేసి వారి స్థానంలో మహిళలను వేయాలని కోరారు. గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో పురుష ఉపాధ్యాయులు పనిచేయడం సరైంది కాదని, మహిళ ఉద్యోగుల, బాలికల ఇబ్బందులను తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే జిల్లా కలెక్టర్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.

## మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి, డీఈవో శామ్యూల్ పరిశీలించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ఉర్దూ అప్పర్ ప్రైమరీ స్కూల్, పెద్దమార్కెట్ పాఠశాలలను పరిశీలించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయాలకు సంబంధించిన రిజిస్టర్‌లను పరిశీలించారు. ఏవైనా లోపాలు ఉంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

### సంఘ సంస్కర్త ఉర్దూ సాహితివేత్త
## సయ్యద్ అహమ్మద్ ఖాన్ జయంతి వేడుకలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ఇమాంల సంఘం జిల్లా అధ్యక్షులు హఫీజ్ అంజాద్‌బాషా సిదిఖి అధ్యక్షతన ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న అంజుమన్ షాదిఖానాలో సంఘ సంస్కర్త, ఉర్దూ సాహితీవేత్త సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈవేడుకలకు ముఖ్య అతిథిగా టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన రాయలసీమ స్థాయి ఉర్దూ సెమినార్‌కు డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటీ అధ్యాపకులు మొయినుద్దీన్, కడప నుంచి ప్రముఖ ఉర్దూ సాహితీవేత్తలు సత్తార్, ఏపీ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ అబ్దుల్ అజీజ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ ఉర్దూ, తెలుగు మాధ్యమం విద్యార్థులకు సిఈడిఎం ద్వారా జేయి ఉర్దూ కోచింగ్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహించి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ చేతుల మీదుగా ఉచిత మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. త్వరలో మంత్రి కృషితో విద్యార్థులకు జేయి కోచింగ్ సెంటర్ ద్వారా ఉర్దూ మీడియం, తెలుగు మాధ్యమం విద్యార్థులకు ఉచితంగా కోచింగ్, మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వ్యాసాలు సమర్పించిన వారికి ప్రతిభ చూపిన విద్యార్థులకు ఫిరోజ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు కండే శ్యామ్‌సుందర్‌లాల్, నాగార్జున, ఉర్దూ డిఐ అస్మద్దీన్, మౌలానా మహబూబ్‌బాషా, షమీమ్ బేగం, బాను, తదితరులు పాల్గొన్నారు.



సాహితీవేత్త సర్ సయ్యద్ అహమ్మద్ ఖాన్ జయంతి వేడుకల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఎండి ఫిరోజ్

### జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024లో
## సందడి చేసిన తరుణ్, శ్రియాశరణ్

**– ఈ శనివారం సాయంత్రం 6గంటలకు మీ జీ తెలుగులో**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** తెలుగు ప్రేక్షకులకు నిరంతరం వినోదాన్ని అందించే ఛానెల్ జీ తెలుగు. నటీనటులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగానే 2024 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్స్‌ను ఘనంగా నిర్వహించింది. టాలీవుడ్ ప్రముఖులు, జీ తెలుగు తారల సందడితో కోలాహలం జరిగిన ఈ కార్యక్రమం మొదటి భాగం ఇప్పటికే ప్రసారం కాగా రెండో భాగాన్ని ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. ఈ మెగా ఈవెంట్ పార్ట్–2ను మీ ముందుకు తెచ్చేందుకు సిద్ధమైంది. అలరించే ప్రదర్శనలు, హృదయాన్ని హత్తుకునే క్షణాలు, మరపురాని అనుభవాలతో తెలుగు టెలివిజన్ స్ఫూర్తిని ప్రతిబింబించే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్–2 అక్టోబర్ 19 సాయంత్రం 6గంటలకు ప్రసారం కానుంది. ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, వర్షిణి, ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. అఖిల, సౌందర్యల అద్భుతమైన ప్రదర్శనతో అన్ని సీరియల్ కుటుంబాల ప్రత్యేక ఎంట్రీతో ఘనంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మేఘసందేశం సీరియల్ భూమి నృత్యప్రదర్శన ఈవెంట్‌కు మరింత సంప్రదాయ కళను తీసుకవచ్చింది. మీప్రియమైన తారాలు వారి అసాధారణ ప్రతిభ, సృజనాత్మకత, అంకితభావాన్ని ప్రశంసిస్తూ ప్రతిష్టాత్మక జీ కుటుంబం అవార్డులు 2024 అందుకున్న క్షణాల్లో జీ తెలుగు వేదికగా మీరూ భాగంకండి!




లోగో

### సచివాలయ సిబ్బంది
## సమయపాలన పాటించాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలని నగర పాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి.కృష్ణ ఆదేశించారు. గురువారం భాగ్యనగర్‌లోని 30ఎ సచివాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. సెలవుల నమోదు, హాజరు పట్టికను పరిశీలించారు. లాగిన్‌లలో ఉన్న సమస్యలను త్వరితగతిన ప రిష్కరించాలని ఆదేశించారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ పరిధిలో జరిగే అభివృద్ధి పనులపై నివేదికలు రూపొందించుకోవాలని, అంగన్‌వాడి, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు, విధుల్లో భాగంగా బయటకు వెళ్లేటప్పుడు మూమెంట్ రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. పలు రికార్డులను, దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, మేనేజర్ చిన్నరాముడు పాల్గొన్నారు.

## చినుకు పడితే ప్రయాణం నరకమే

- మరమ్మతులకు ముందుకు రాని హైవే, ఆర్ అండ్ బి అధికారులు
- నరకం అనుభవిస్తున్న ప్రయాణికులు
- నిస్సహాయ స్థితిలో పంచాయతీ అధికారులు
- పార్నపల్లి గ్రామంలో రోడ్డు పైననే వర్షపు నీరు

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని పార్నపల్లి గ్రామంలోని ఆత్మకూరు నంద్యాల ప్రధాన రహదారి ప్రయాణికులకు నరకం చూపిస్తుంది. చిన్న పాటి వర్షం పడితే వర్షపు నీరు వెళ్లడానికి డ్రైనేజీ మార్గం లేక రోడ్డుపైనే నిల్వ ఉండటంతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ప్రధాన రహదారి నేషనల్ హైవే అథారిటీ అధికారులు తమ అధీనంలోకి తీసుకోని దాదాపు 2 ఏళ్ళు గడుస్తున్న ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందల మంది ప్రజలు, రెండు మండలాలకు చెందిన అధికార్లు ఈ రహదారి వెంట ప్రయాణిస్తున్న ఆర్ అండ్ బి అధికారులు చర్యలు శూన్యం. సమస్యను పరిష్కరిస్తామని ఆర్ అండ్ బి కి సంభందించిన అధికారులు పర్యవేక్షించాలని స్థానిక పంచాయతీ అధికారులు ప్రయత్నానికి ఆర్ అండ్ బి, హైవే అధికారుల వైపు నుండి కనీస స్పందన లేకపోవడంతో ప్రజలు, ప్రయాణికులు అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గురువారం మధ్యాహ్నం కురిసిన చిన్న పాటి వర్షానికే నీరు నిలబడి ప్రయాణికులు అసౌకర్యంగా తయారైంది. జిల్లా అధికారులు స్పందించి ఆర్ అండ్ బి అధికారులకు తగిన సూచనలు ఇచ్చి సమస్య పరిష్కరించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



పార్నపల్లి దగ్గర రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

# ఆర్‌యూలో ఘనంగా వాల్మీకి జయంతి



జడ్పీలో వాల్మీకి జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కృషి ఉంటే మనుషులు రుషులు అవుతారనడానికి వాల్మీకి మహర్షి జీవితమే ఓ గొప్ప ఉదాహరణ అని రాయలసీమ యూనివర్సిటీ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య సివి.కృష్ణారెడ్డి కొనియాడారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకొని గురువారం విశ్వవిద్యాలయం వీసీ కాన్ఫరెన్స్ హాల్‌లో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. రామాయణ రచన ద్వారా సమున్నతమైన భారతీయ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసిన ఘనత వాల్మీకికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ఆచార్యులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

**జడ్పీలో ఘనంగా వాల్మీకి జయంతి:** కర్నూలు జిల్లా పరిషత్ మినీ సమావేశ భవనంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బారెడ్డి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన వాల్మీకి మహర్షి రచనలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవోలు సరస్వతమ్మ, జితేంద్ర, మురళీమోహన్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

# రామాయణ మహాకావ్యం మానవాళికి ఆదర్శం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** వాల్మీకి మహర్షి రచించిన రామాయణ మహాకావ్యం సమస్త మానవాళికి ఆదర్శమని కర్నూలు మెడికల్ కళాశాలప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టినరసమ్మ అన్నారు. గురువారం నగరంలోని మెడికల్ కళాశాలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు జన్మించిన పుణ్యభూమి భారతదేశమన్నారు. ఈ తరం వారు వాల్మీకి జీవిత చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఇంట్లో తల్లిదండ్రులను, సమాజంలో అధ్యాపకులను గౌరవిస్తూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్స్ డాక్టర్ హరిచరణ్, డాక్టర్ సాయిసుధీర్, డాక్టర్ రేణుకదేవి, డాక్టర్‌విజయానందబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అరుణ, అనిల్‌కుమార్‌రెడ్డి, లక్ష్మిప్రసన్న పాల్గొన్నారు.

# పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ అర్బన్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ కె.రామాంజనేయులు, చిన్నటేకూరు గ్రామ సర్పంచ్ లక్ష్మన్న, ఎంపీటీసీ సామన్న అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్నటేకూరు గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా రూ.10లక్షలతో నిర్మించబోయే సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారన్నారు. గ్రామాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ నాగేష్, ఏఈపీఆర్ రవిమోహన్‌రెడ్డి, ఏపీవో మద్దిశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి కవిత, వీఆర్వో రామాంజనేయులు, గ్రామ టీడీపీ నాయకులు రామాంజనేయులు, శేషగిరి, ఆంజనేయులు, రామచంద్ర, జనసేన నాయకులు బజారి, సచివాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

# ప్రజాస్వామ్యంలో యువత పాత్ర కీలకం




మాట్లాడుతున్న కమిషనర్

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యంలో యువత పాత్ర కీలకమైందని కర్నూలు నియోజకవర్గ ఈఆర్ఓ, నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. గురువారం నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్(స్వీప్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైందన్నారు. మెరుగైన పాలనకు బాటు వేస్తూ పౌరుల బంగారు భవితను ఓటే నిర్దేశిస్తుందన్నారు. దేశ గతిని మార్చేది వ్యవస్థలో మార్పునకు నాంది పలికేది ఓటు అన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ, తహసీల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్లు ధనుంజయ, శ్యామ్, కళాశాల సీనియర్ అధ్యాపకులు జాలగంగాధర్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబునాయుడుతో రాష్ట్రంలో స్వర్ణ పరిపాలన

## – మాజీ జడ్పీ చైర్మెన్ బత్తిన వెంకటరాముడు



భూమిపూజ చేస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో రాష్ట్రంలో స్వర్ణ పాలన జరుగుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకటపతి, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్ అన్నారు. గురువారం మండలంలోని చెన్నంపల్లి, రామలింగయ్యపల్లె గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా రూ.20లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్‌రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు కృషితో గ్రామాల్లో స్వర్ణ పాలన జరుగుతుందన్నారు. మండల అభివృద్ధికి ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌బాబు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్, టీడీపీ నాయకులు బత్తిన దేవేంద్ర, లక్ష్మినారాయణచౌదరి, మాబాషా, రాజేంద్రగౌడ్, సంజీవచౌదరి, అక్బర్‌బాష, రామయ్య, కోటేష్‌గౌడ్, పెండేకల్లు చాంద్‌బాష, ఏపీఎం శ్యాంసుందర్,పంచాయతీ కార్యదర్శి కార్తీక్ రంగనాథ్, ఈసీ ప్రదీప్‌కుమార్, ఏటీ రామక్రిష్ణ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసమే పల్లె పండుగ



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** గ్రామాల అభివృద్ధి కోసమే ప్రభుత్వం పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహిస్తుందని ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల పరిధిలోని బొడ్డువాని పల్లె ఉప్పలపాడు కాల్వ,గుమ్మితం తాండ,గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో అభివృద్ధి పనులకు బొడ్డువానిపల్లెలో టీడీపీ నాయకులు అధికారులు సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజలు చేసారు.ఉప్పలపాడు లోగోకులం షెడ్డు నిర్మాణానికి సర్పంచ్ అయ్యస్వామి, అధికారులు అధికారులు భూమి పూజ చేశారు.కాల్వ గ్రామంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు,అధికారులు సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజలు చేశారు. గుడుంబాయి తాండగ్రామం లో సర్పంచ్ దీప్తి బాయ్ అధికారులు సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి లక్ష్యంగా పాలన అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సమస్యలను గుర్తించి అధికారులకు పంపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఓ ఆర్డి సుబ్బరాయుడు ఏపీవో కుమార్ సాయినాథ్ పి ఆర్ ఏ ఈ సురేంద్ర నాథ్ రెడ్డి గ్రామాల టీడీపీ నాయకులు రజాక్ బాషా, ఖాదర్ భాష అధికారులు పంచాయతీ కార్యదర్శులు , గోపాల్, మురళిమోహన్, సచివాలయం పంచాయతీ కార్యదర్శులు నిర్మల, నాగమణి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### తహశీల్దార్‌ను కలిసిన

# విద్యార్థి ప్రజాసంఘాల నాయకులు

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఓర్వకల్లు మండల తాసిల్దార్ విద్యాసాగర్ ను విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు తాసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మండల పరిధిలోని గ్రామాల ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించేలా చూడాలని తాసిల్దార్ని కోరారు. అందుకు తహసిల్దార్ వారి పరిధిలో ఉండే సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలియ జేశారని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, సూరి, మనోహర్ పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

## ఉయ్యాలవాడ గ్రామంలో వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్టించిన వాల్మీకులు

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** వాల్మీకి జయంతి వేడుకలను మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలలో తాసిల్దార్ విద్యాసాగర్, ఎంపీడీవో శ్రీనివాసులు, ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు , గ్రామాలలో వాల్మీకులుగురువారం ఘనంగా నిర్వహించారు. ఉయ్యాలవాడ గ్రామంలో బోయ పసుల వెంకటేశ్వర్లు ఎల్లరాముడు సుబ్బరాయుడు బొట్టు పుల్లయ్య బుడ్డన్న గారి దస్తగిరి తలారి శివ గొల్ల గౌతమ్ రామకృష్ణ, లు వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించగా వేద పండితులు మంత్రోచ్ఛరణంతో హోమం మంత్రస్థాపన పూజలు వైభవంగా నిర్వహించారు.లొద్దిపల్లెలో వాల్మీకులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. నన్నూరు గ్రామంలోని రాగమయూరిలో వాల్మీకులు వాల్మీకి విగ్రహానికి పూజలు చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. కేతవరం గ్రామంలో వాల్మీకులు సర్పంచ్ గోవర్ధన్ వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు నిర్వహించి సాయంత్రం గ్రామంలో ఊరేగింపు చేశారు .కన్నమడకల గ్రామంలో విగ్రహానికి వాల్మీకులు పెద్ద ఎత్తున పూజలు



నిర్వహించి సాయంత్రం భజన పోటీలను నిర్వహించారు. హుసేనాపురం గ్రామంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేశారు, మండల వ్యాప్తంగా గ్రామాల్లో వాల్మీకులు ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సాధారణ వ్యక్తి ఆరాధన మహర్షి ఉపదేశించిన తారక మంత్రము జపిస్తూ సంస్కృత సాహిత్యంలో సంపూర్ణ జ్ఞానం పొంది వాల్మీకి మహర్షిగా మారిపోయారు సమస్త మానవాళికి ఆదర్శప్రాయమైన శ్రీరామాయణ మహా కావ్యాన్ని సంస్కృతంలో రచించి సంస్కృత అధికవిగా పేరు పొందారని వాల్మీకి జయంతి రోజు ఆ మహానుభావుని జీవిత విశేషాలు తెలుసుకొని ఒక ఆదర్శ గురువుగా ఆయన చూపిన మార్గంలో నడవడమే ఆ మహర్షికి మనమిచ్చే నిజమైన గురుదక్షిణ అని ఇలాంటి మహనీయుల వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ కార్యాలయంలోని అధికారులు, పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు, గ్రామాలలో వాల్మీకులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడు..!

**వాల్మీకి భవన నిర్మాణానికి త్వరలోనే పనులు ప్రారంభిస్తాం**
**వాల్మీకి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బీవీ**



వాల్మీకి జయంతి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్,మేజర్‌న్యూస్ :** వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడని, ఆయన ఆశ సాధనకు అందరూ కృషి చేయాలని వారు చూపిన బాటలో నడుద్దామని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి అన్నారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న వాల్మీకి భవన స్థలంలో వాల్మీకులు ఏర్పాటుచేసినకార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాల్మీకులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కృషి ఉంటే మనుషులు రుషులవుతారని వాల్మీకి మహర్షి జీవితంలో సార్థకమైందని గుర్తు చేశారు. వాల్మీకి రచించిన రామాయణం మానవాళికి మార్గ నిర్దేశం అన్నారు. అధర్మం నుంచి ధర్మం, అసత్యం నుంచి సత్యం వైపు సమాజాన్ని నడిపించాలన్నదే వాల్మీకి మహర్షి ఆశయమన్నారు. బడుగు బలహీన వర్గాలకు టీడీపీ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తూ వస్తుందన్నారు. గత 40 ఏళ్లుగా నా తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి బీసీలకు అండగా నిలుస్తూ, మీ ఆశీస్సులతో ఐదు సార్లు ఎమ్మెల్యేగామంత్రిగా గెలిచారన్నారు. ఆయన తనయుడుగా తనను కూడా ప్రజల ఆశీర్వాదంతో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించడం మీరందరికి కృతజ్ఞతలు అన్నారు. గతంలో నా తండ్రి బీవీ మోహన్ రెడ్డి వాల్మీకి భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించారని గుర్తు చేశారు. ఈ స్థలంలోని ఈరోజు వాల్మీకి జయంతిని జరుపుకుంటున్నామని, 2014లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు భవన నిర్మాణానికి 65 లక్షల నిధులు తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. కూటమి పాలనలో వాల్మీకి భవన నిర్మాణానికి వెనక్కి వెళ్లిన నిధులను తీసుకొచ్చిఅతి త్వరలోనే వాల్మీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పనులు ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పెద్దల ఆశీస్సులతో జరిగే కార్యక్రమాలు విజయవంతం అవుతాయన్నారు. అన్నిమతాలను గౌరవించాలన్నదే దేశంలో ఉన్న ప్రభుత్వం, మన రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అనంతరం విద్యార్థినిలకు పుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే వాల్మీకులందరూ ఎమ్మెల్యేకు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, వాల్మీకి నాయకులు సభ్యులు తదితరులు పెద్దదనం పాల్గొన్నారు.

# వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శం



**గడివేములమేజర్ న్యూస్:** రామాయణ మహాకావ్య రచయిత వాల్మీకి మహర్షిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని తహశీల్దార్ వెంకటరమణ అన్నారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తహశీల్దార్ వెంక టరమణ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణ గ్రంథాన్ని రచించి పరిపూర్ణమైన విలువలను సమాజానికి అందించారని కొనియాడారు. మానవతా విలువలు, ఉన్నతమైన ఆదర్శాలను మనిషికి అడుగడుగునా బోధించేలా రామాయణ కావ్యాన్ని రచించారని తెలిపారు. నేటి యువతరం ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎల్ల సుబ్బయ్య, అన్ని గ్రామాల వీఆర్వోలు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన క్రిష్ణగిరి గ్రామంలో వాల్మీకీ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఏపివిబిఎస్ సభ్యులు బోయ గిరీష్‌కుమార్,అంకాల నరేంద్ర,జింకల మధు,రామధర్మరాజు,వీర నాగేంద్ర, శ్రీకాంత్, తాలారి రామాంజనేయులు, వెంకట రాముడు,జింకల రామ చంద్రుడు, మధు,రాముడు ఇంకా పలువురు పాల్గొన్నారు.

# వర్షాలకు కూలిన మట్టిని మిద్దెలు



కూలిన మట్టి మిద్దెలు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలంలో గత 3 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు ఏకమై, పంట పొలాల్లోకి నీరు చేరి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లితుంది. అంతేకాకుండా చాగలమర్రితో పాటు చిన్నవంగలి, నేలంపాడు, తోడేండ్లపల్లె చాగలమర్రి గ్రామాలలో మట్టి మిద్దెల పైకప్పులు కూలి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లుతున్నాయి. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టేందుకు మట్టి మిద్దెలను గుర్తించేందుకు జిల్లా కలెక్టర్ రాజకుమారి సర్వే నిర్వహించారు. మండలంలో 959 మట్టి మిద్దెలు ఉన్నట్లు గుర్తించారు కాని సంబంధిత అధికారులు చర్యలు చేపట్టక పోవడంతో సంఘటనలు మళ్ళీ పునరావృతం అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇదిలా ఉండగా గురువారం తెల్లవారుజామున చాగలమర్రిలోని 19వ వార్డు పరిధిలోని గుంతపాళెం వీధిలో జింక చిన్న ఉశేన్వలి శివాలయం వీధికి చెందిన అబ్దుసంజమ్మలు అనే వారికి చెందిన మట్టి మిద్దెపై కప్పు కూలి పోయింది. కుటుంబ సభ్యులు బయట సోఫాలో నిద్రిస్తుండగా తెల్లవారుజామున ఇటీవల కురుస్తున్న వర్షాలకు నీటితో తడిసి ఉన్న ఇంటి పైకప్పు ప్రమాదవశాత్తు కూలి పోంది. దీంతో ప్రాణాయపాయం తప్పింది. అయితే ఇంట్లో ఉన్న గృహోపకరణాలు మొత్తం నాశనమయ్యా



యని బాధిత జింక చిన్న ఉశేన్వలి ఆవేదన వ్యక్తపరుస్తున్నాడు. వ్యవసాయ కూలిగా జీవనం సాగిస్తున్న ఉశేన్వలి కుటుంబాన్ని పోషించుకోవడమే ఇబ్బందిగా ఉందని, ఆర్థబ్బందుల్లో ఉన్న నేనుఇంటి నిర్మాణం చేపట్టాలంటే పేను భారం అవుతుందని, ప్రభుత్వ అధికారులు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాడు. కూలిన మట్టి మిద్దెలు ప్రభుత్వ నిర్మించి ఆదుకోవాలని నంద్యాల జిల్లా తెలుగు దేశం పార్టీ బీసీ సెల్ స్పోక్ పర్సన్ అల్లా నాగరాజు యాదవ్ కోరారు.

# ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన జీవితం గడపాలి

సిఐ సురేష్ కుమార్ రెడ్డి

**పాములపాడు మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు ప్రశాంతమైన జీవితం గడపాలి అని అన్నారు. ఆత్మకూరు సీఐ సురేష్ కుమార్ రెడ్డి గురువా రం మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామంలో ఎస్సై సురేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబం నష్టపోతుందని గుర్తు చేశారు. తల్లిదండ్రులు చిన్నపిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు ఉంటామని హెచ్చరించారు. గ్రామ రక్షణకై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళలపై లైంగిక దాడులకు పాల్పడితే ఫోక్స్ చట్టం ద్వారా శిక్షలు ఉంటాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రాష్ట్ర గ్రామీణ స్వరాజ్ అభియాన్ కింద రెండు రోజుల శిక్షణ తరగతులు



ఎంపిడిఓ. రాణెమ్మ

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండలంలోని ఆయా గ్రామాల ఉప సర్పంచులు, ఇద్దరు వార్డ్ మెంబర్ లకు శిక్షణ కార్యక్రమము నిర్వించడం జరుగుతుంది. ఈ శిక్షణ తరగతులు మండల పరిషత్ హల్ నందు శుక్ర, శని వారాలలో(18,19 )తేదీలలో నిర్వహించుటకు మండల ప్రజా పరిషత్ అధికారి మండల ఎంపిపి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ శిక్షణ తరగతులకు ఆయా గ్రామాల ఉపసర్పంచులు, ఇద్దరేసి వార్డ్ సభ్యులు తప్పక హాజరు కావాలని సూచించారు. ఇందుకు ఆయా గ్రామాల పంచాయతీ అధికారులు వారికి ముందుగా తెలియపరచి మండలంలో జరుగు రెండు రోజుల శిక్షణ తరగతులకు పంపవలసిందిగా ఆదేశించారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి



సిబ్బందితో మాట్లాడుతున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ ప్రజలకు ఆరోగ్య కార్యకర్తలు,ఆశలు అందుబాటు లో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలి అని ఎంపీహెచ్ఈఓ విజయ కృష్ణ తెలిపారు. గురువారం వైద్య సేవలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రస్తుతం వర్షాల కార ణంగా పట్టణ ప్రజలకు బాగా కాచి చల్లార్చి వడబోసిన నీటినే ఉపయోగించాలి, ఎక్కడైనా పారిశుధ్యం లోపిస్తే వెంటనే సచివాలయం సిబ్బందికి సమాచారం ఇచ్చి పారిశుధ్య పనులు చేపట్టాలని,త్వరగా గర్భవతులను గుర్తించి వారికి అవసరమైన అన్ని సేవలు,బాలింతలు సేవలు, గర్భవతులకు,చిన్న పిల్లలకు క్రమం ప్రకారం వ్యాధి నిరోధక టీకాలు వేయాలని,సిబ్బందికి అవగాహన కల్పించారు.

# ఇస్కాలలో పల్లె పండుగ కార్యక్రమం

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని ఇస్కాల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లకు ఎంపీడీవో చంద్రశేఖర్ భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో ఏపీవో విమలమ్మ పి ఆర్ ఏ ఈ రాఘవేంద్ర ప్రసాద్ సర్పంచ్ మౌలాలి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## రామాయణ మహాకావ్యం సమస్త మానవాళికి ఆదర్శం



పూలమాలలు వేస్తున్న జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** రామాయణ మహాకావ్యం సమస్త మానవాళికి ఆదర్శమని నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి లాంటి మహనీయుల జీవిత చరిత్రలను నేటి యువత తెలుసుకోవాలన్నారు. వాల్మీకి మహర్షి గొప్ప మానవతా విలువలను, ఉన్నత మైన ఆదర్శ భావాలను బోధించే రామాయణం లాంటి మహా కావ్యాన్ని రచించి సమాజానికి అందించిన దారిలో నడవవా లన్నారు. ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐ మంజునాథ్, నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో వాల్మీకి జయంతి వేడుకలు

**మహానంది, మేజర్‌న్యూస్ :**

మహానంది మండలంలోని పుట్టుపల్లె గ్రామంలో, వ్యవసాయ కళాశాలలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం తహశీల్దార్ రమాదేవి, కళాశాల ప్రిన్సిపల్ జయలక్ష్మిలు పాల్గొని వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వాల్మీకి మహర్షి గురించి విద్యార్థులకు, ప్రజలకు తెలియజేశారు. శ్రీరాముని చరిత్రను అద్భుతంగా రాసిన మహనీయుడని, రామాయణాన్ని మనకు అందించిన మహర్షి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో అక్బర్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర నాయక్, గద్వాల రామకృష్ణుడు, టీడీపీ నాయకులు గడ్డం నాగ పుల్లయ్య, కంచర్ల శివశంకర్, నాగరాజు, దస్తగిరి, హరినాథ్‌రెడ్డి, రామయ్య, సుంకులయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ధ్యేయం



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని టీడీపీ నాయకులు ఉద్ఘాటించారు. మండల పరిధిలోని పెద్దొడ్డి,చిట్యాల చుంచుఎర్రగుడి గ్రామాలలో గురువారం సిసి రోడ్లకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మోహన్ కుమార్,ఏఈ జాకీర్ హుస్సేన్,ఉపాధి ఏపిఓ నాగసులోచన,చిట్యాల సర్పంచ్ రాజేశ్వరగౌడు, ప్రకాష్‌గౌడు,చుంచుఎర్రగుడిలో శేఖర్‌గౌడు,మాజీ సర్పంచ్ రామాంజనేయులు,ప్రకాష్‌గౌడు, పెద్దొడ్డిలో లక్ష్మీనారాయణ,సురేషు,చందు,కార్తీక్ ఇంకా పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికే పల్లె పండుగ



**గడివేములమేజర్ న్యూస్:** గ్రామాలను అభివృద్ధి బాట పట్టించడానికే పల్లె పండుగ నిర్వహి స్తున్నట్లు ఎం పీడీఓ వాసుదేవ గుప్తా అన్నారు. గురువారం మండలంలోని ఉండుట్ల, ఎల్కే తండా, మంచాలకట్ట గ్రామాల్లో రూ.30 లక్షల ఉపాధి నిధులతో చేపట్టనున్న సిమెంటు రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణపనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ డి బాలాజీ నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ వెంకటరమ ణ, ఏపిఎం నాగరాజు, ఈఓఆర్డి మహీధర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ భాస్కర్, ఉండుట్ల సర్పంచ్ గంగాధర్ రెడ్డి, ఎల్కే తాండ టిడిపి నాయకులు రాజు నాయక్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, గ్రామస్తులు, సచివాలయాల సిబ్బంది, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుడిని అభినందించిన జిల్లా కలెక్టర్


క్రీడాకారుడిని అభినందిస్తున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కేరళ రాష్ట్రంలో ఇటీవల జరిగిన 53వ కేంద్రీయ విద్యాలయ స్పోర్ట్స్ మీట్‌లో కర్నూలు కేంద్రీయ విద్యాలయానికి చెందిన ఆర్.దీవన్‌కుమార్ 400మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో క్రీడాకారుడు దీవన్‌కుమార్‌ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అభినందించారు. ఇలాగే మరెన్నో పోటీల్లో పాల్గొని జిల్లాకు మరింత పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరా వు, కర్నూలు కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ పాయల్ ప్రియాంకదర్శన్, కోచ్ కె.హారిక పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**డోన్, మేజర్‌న్యూస్:** మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. గురువారం పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నందు వాల్మీకి జయంతిని పురస్కరించుకొని వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో గురువారం వాల్మీకిసంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నాలుగు రోడ్లకూడలి సమీపంలో ఉన్న వాల్మీకిమహర్షి విగ్రహం వద్దకు వాల్మీకులు తరలివచ్చి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాల్మీకులు మాట్లాడుతూ రామాయణ మహాకావ్యాన్ని అందించిన వాల్మీకి సమస్తమానవాళికి ఆదర్శమని కొనియాడారు. రాష్ట్రప్రభుత్వం వాల్మీకి జయంతిని అధికారికంగా ప్రకటిస్తూ జిఓ విడుదల చేయడం పట్ల వాల్మీకులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాల్మీకిసంఘ నాయకులు మాట్లాడుతూ వాల్మీకి


వేడుకలు నిర్వహిస్తున్న వాల్మీకులు

మహర్షి లాంటి మహనీయుల జీవితాలను స్పూర్తిగా తీసుకుని వారిమార్గంలో లక్ష్యాలను సాధించాలని సూచించారు. మహనీయుని జయంతిని జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మానవతా విలువలు, ఆదర్శభావాలను బోధించే రామాయణాన్ని రచించిన వాల్మీకి ప్రపంచానికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. అనంతరం హాజరైన వారు వాల్మీకిమహర్షికి పూజలు నిర్వహించగా నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందించారు. మధ్యాహ్నం వాల్మీకులంతా సమావేశమై ఐక్యతతోనే ఏమైనా సాధించగలమని తెలియజేశారు. సాయంత్రం గ్రామోత్సవంలో భాగంగా వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కార్యాలయం నుంచి పాతబస్టాండు, టిబిరోడ్డు మీదుగా నాలుగురోడ్లకూడలివరకు ఊరేగించారు. గ్రామోత్సవంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. తాలుకా వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వై.వి.రంగనాయకులు,నాగయ్య,అంగడి పెద్దన్న,నేతాజి,శ్రీధర్,రవితేజ, పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**వేడుకలు హాజరైన మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి**



**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరుమండల కేంద్రంలో, పీరుసాహెబ్‌పేట, సుంకేసుల, జలకనూరు తదితర గ్రామాలలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. సుంకేసుల గ్రామంలో పండితులు మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిడుతూరు మండల కేంద్రంలో మండల టిడిపి కన్వీనర్ కా తా రమేష్ రెడ్డి వాల్మీకి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాతా రమేష్ రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి జయంతి సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు వాల్మీకి రామాయణాన్ని రచించి,వాల్మీకి సంస్కృత సాహిత్యంలో మొదటి కవిగా గౌరవించబడ్డారు. అతను గొప్ప ఋషి, ఉత్తర కాండ తో సహా 24,000 శ్లోకాలు, 7 కాండాలు (కాండలు) కలిగి ఉన్న ఇతిహాసమైన రామాయణ రచయిత. వాల్మీకి మహర్షి, వాల్మీకి అని కూడా పిలుస్తారు ఆది కవిగా పరిగణించబడుతారు, అంటే సంస్కృత భాష మొదటి కవి. మహర్షి వాల్మీకి సమకాలీనుడని ప్రజలు నమ్ముతారు. అనంతరం గ్రామంలో వీధుల వెంట ర్యాలీ నిర్వహించి వాల్మీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు గట్టు రవికుమార్, తిరుపతయ్య మాజీ ఎంపిటిసి నారాయణ, మురళి,మధు , కిష్టమ్మ గారి రవి , పాలమరి శ్రీనివాసులు,పీరుసాహెబ్ పేట, గ్రామంలో మధు నాయుడు,పిక్కిలి వెంకట నాయుడు , వాల్మీకి యూత్ ఆధ్వర్యంలో వాల్మీకి వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రగతిలో పల్లెలు

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో పల్లెలు ప్రగతిబాట పడుతాయని గ్రామ టీడీపీ నాయకులు బి. వెంకట రామిరెడ్డి, కట్టుబడి బాషలు అన్నారు. గురువారం మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో పల్లె పండగ పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ 20లక్షల నిధులతో బి.సి, ఎస్సీ కాలనీల్లో చేపడుతున్న సీసీ రోడ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పల్లెలకు మహర్దశ వచ్చిందని అందులో భాగంగానే పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం జరిగిందని గత ప్రభుత్వంలో గ్రామ పంచాయితీలను సర్పంచ్‌లను ఏనాడు పట్టించుకోలేదని అలాంటిది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 15వ ఫైనాన్స్ ద్వార గ్రామ పంచాయితీల అభివృద్ధికి నిధులు ఇవ్వడం జరిగిందని గ్రామ పంచాయితీలకు నిధులు ఇచ్చిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె. సావిత్రి, పంచాయితీ కార్యదర్శి ఓబులేసు, వి.ఆర్.ఒ సాంబశివుడు, ఎ.ఈ వెంకట ప్రసాద్ రెడ్డి, సర్వేయర్ గంగాధర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉజ్మా, టీడీపీనాయకులు వెంకట రామిరెడ్డి, గ్రామ సర్పంచ్ బి.శివరామిరెడ్డి,కట్టుబడి బాష, ఎంపిటిసి మాస్వాని, ప్రభాకర్ రెడ్డి, జగదీశ్వర రెడ్డి, ఎపిఒ గంగన్న, వి.ఎ.ఎ రంగారెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ గీతా, ఎ.ఎన్.ఎం మాణిక్యమ్మ, డిజిటల్ అసిస్టెంట్ హర్ష, ఫీల్డ్ అసిస్టెంట్ మహమ్మద్, టీడీపీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# ఉమ్మడి ప్రభుత్వంలో గ్రామాలఅభివృద్ధికి పెద్దపీట - ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

- ప్రభుత్వ కార్యక్రమాలకు సచివాలయం అధికారులు దూరం
- ప్రోటో కాల్ పట్టించని అధికారులపై ఎమ్మెల్యే ఫైర్
- గ్రామాల్లో అడుగడునా అధికారుల నిర్లక్ష్యం

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** కేంద్రప్రభుత్వం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్రాల కు జీవం పోషిందని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. గురువారం మండల కేంద్రము తో పాటు బురాన్ దొడ్డి, గొల్లలదొడ్డిగ్రామాలలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ తప్పిదలవల్ల రాష్ట్రం పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేక అన్ని రంగాలను నిర్వీర్యం చేసిందన్నారు.గ్రామ పంచాయతీలలో సర్పంచులకు అధికారం లేకుండా చేయడమే కాకుండా కుంటుపడిన అభివృద్ధికి వారిని బాధ్యులను చేసింది, మన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ సర్పంచ్ లకు పూర్తిగా అధికారమిచ్చి సర్పంచుల గౌరవం ఇచ్చిందన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా నిధులు కేటాయించి జీవం పోషిందనారు. ఉపాధి హామీ పథకం ద్వారా దాదాపు పదహేడు శాఖలకు నిధులు కేటాయించి ఉపాధి హామీ పథకంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.నేడు మండలానికి 43లక్షలతో సిసి రోడ్లు, ఆరు షెడ్ల నిర్మాణానికి


పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

నిధులను పనికి ముందుగానే కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా బూరన్ దొడ్డి, గొల్లదొడ్డి, క్రిష్ణదొడ్డి పంచాయతీలకు రూ.30లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యములో భూమిపూజ చేశారు. మొదటి దఫ పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు. త్వరలోనే రెండవ దఫ నిధులను కేటాయించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునా యుడు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి భారతదేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలకు సచివాలయం సిబ్బంది ప్రోటోకాల్ పాటించడం లేదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలనీ మండల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈకార్యక్రమంలో మండల మెజిస్ట్రేట్ అధికారి శ్రీనివాస రెడ్డి, మండల ప్రజాపరిషత్ అధికారి రాణెమ్మ, మండల స్పెషల్ అధికారి శ్యామల, మండల విద్యాధికారి జ్యోతి,మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి, ఇసి రంగస్వామి, సూపర్డెంట్ శ్రీనివాసులు,ఎపిఓ రామన్న, వెలుగు ఏపియం.రవి.ఉపాధి హామీ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు,సచివాలయం సిబ్బంది,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం | 18 అక్టోబర్ 2024

# వెండర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయండి

- ఉపాధి హామీ లక్ష్యాలను చేరుకోండి
- కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పల్లె పండుగలో శంకుస్థాపన సీసీ రోడ్లకు వెండర్ రిజిస్ట్రేసన్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఎంపీడీఓలు, మండల ఇంజనీర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్‌సి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాల ప్రగతిపై సమీక్షించారు. ఈసమావేశంలో డ్వామా పీడీ జనార్ధన్‌రావు, హౌసింగ్ ఈఈ హరిహర గోపాల్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె పండుగలో శంకుస్థాపన చేసిన 1026 సీసీ రోడ్లకు వర్క్ ఐడి వారీగా వెండర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈనెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని ఎంపీడీఓ, మండల ఇంజనీర్లను ఆదేశించారు. మండలానికి 1000 చొప్పున సోక్ పిట్స్, ఎగువ ప్రాంతాల్లో పారం పాండ్స్, వందరోజుల పనిదినాలు, గోకులం షెడ్లు, రూఫ్‌వాటర్ నిర్మాణాలు, నర్సరీలు, తదితర పనులకు ప్రతిపాదనలు సమర్పించి పరిపాలన ఉత్తర్వులు పొందాలని కలెక్టర్ తెలిపారు. లేబర్ బడ్జెట్‌లో గోస్పాడు, మిడుతూరు, దొర్నిపాడు, పాములపాడు మండలాల్లో ప్రగతి అధ్వాన్నరీతిలో ఉందని వచ్చే వారానికి మెరుగుపరచకపోతే సంబంధిత అధికారులను జిల్లా కేంద్రానికి పలిపించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి హామీ లక్ష్యాలను నీరుగార్చే ఏపీవోలు జిల్లాలో అవసరం లేదని స్పష్టం చేశారు. మంచి వర్షాలు పడుతున్నా మొక్కల పెంపకంలో డోన్, కోవెలకుంట్ల, ప్యాపిలి మండలాలు ప్రగతి చూపడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న రూఫ్ వాటర్ హార్వెస్ట్ నిర్మాణాలను 15రోజులలో పూర్తి చేయాలన్నారు. ఆత్మకూరులో 2, డోన్‌లో 5, కోవెలకుంట్లలో 5, నంద్యాలలో 2రూఫ్ వాటర్ షెడ్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అలాగే పూర్తికాని గోకులం షెడ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీడీలను ఆదేశించారు.


వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

# దిగువ అహోబిలంలో కొనసాగుతున్న పవిత్రోత్సవాలు


అహోబిల పవిత్రోత్సవాల దృశ్యాలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన దిగువ అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో పవిత్ర ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయాన్నే ఉత్సవమూర్తులు శ్రీ ప్రహ్లాద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు నవ కలశ అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వస్త్రాలతో, పూలమాలలతో, పవిత్రాలతో అలంకరించారు. ప్రధానార్చకులు వేణుగోపాల ఆచార్యులు, అర్చక బృందం ఉత్సవ మూర్తులకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ మూర్తులను యాగశాలకు తీసుకెళ్లి అక్కడ హెూమం నిర్వహించారు. ఈ పవిత్రోత్సవాల కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అక్షరాస్యతతోనే మానవవనరుల అభివృద్ధి: జిల్లా కలెక్టర్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** అక్షరాస్యతతోనే మానవవనరుల అభివృద్ధి సాధ్యమవుతుందని, ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉల్లాస్ కార్యక్రమం అమలు జిల్లా స్థాయి కన్వర్జెన్స్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు చేపట్టనున్నామన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛంద ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది ద్వారా బోధన చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాసరరెడ్డి, వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, డీఈవో శామ్యూల్, డీపీవో భాస్కర్, సమాచార శాఖ ఉపసంచాలకులు జయమ్మ, ఐసీడీఎస్ పీడీ వెంకటలక్ష్మమ్మ, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్ పాల్గొన్నారు.

# పల్లె ప్రగతికి... పల్లె పండుగతోనే సాధ్యం

- ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి
- బూరుగల గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కోట్ల

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** గత ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయని, 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో పల్లెలు ప్రగతిబాట పడుతాయని, పల్లె ప్రగతి...పల్లె పండుగతోనే సాధ్యమని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బూరుగల, కొమ్మెమర్రి గ్రామాలలో గురువారం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డితోపాటు ఆయన తనయుడు నియోజకవర్గ యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి పాల్గొన్నారు. అందులో భాగంగా బూరుగల గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కోట్ల భూమి పూజ చేశారు. అదేవిధంగా వాల్మీకి జయంతిని పురస్కరించుకొని యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్, ప్యాపిలి ఇంచార్జ్ ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, తహశిల్దార్ భారతి, ఈఓఆర్‌డి బాలకృష్ణ, పిఆర్‌ఏఈ ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, నాయకులు గడ్డం అంకిరెడ్డి, లక్ష్మినారాయణయాదవ్, ఆర్‌ఈ.నాగరాజు, మెట్టుపల్లి సుదర్శన్, బూరుగల పురుషోత్తంరెడ్డి, హేమంత్‌కుమార్‌రెడ్డి, చిన్నికృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, అలేబాద్ పరమేష్, బోయిన్‌చెరువుపల్లె కృష్ణయ్య, మాధవరం స్వామి, నల్లమేకలపల్లె సత్యం, కొమ్మెమర్రి వెంకటరాముడు, నేరేడుచెర్ల లాల్‌రెడ్డి, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సిసి రోడ్డు నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల, నాయకులు, అధికారులు

# ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పెంపొందించుకోవాలి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** వాల్మీకి మహర్షి రచించిన రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను పెంపొందించుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మానవాళికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్‌కుమార్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్‌ఐలు సోమశేఖర్‌నాయక్, నారాయణ, జావేద్, ఆర్‌ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీజి.బిందుమాధవ్

# శ్రీరేణుక ఎల్లమ్మ మాతకు వెండి వడ్డానం బహూకరణ


పూజారికి వడ్డానం అందజేస్తున్న ఆనకల సుజాత, ఆనకల రమేష్ దంపతులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణానికి చెందిన మాజీ ఎంపిటిసి ఆనకల సుజాత భర్త ఆనకల రమేష్ దంపతులు శ్రీరేణుక ఎల్లమ్మ మాతకు రూ.55 వేల విలువగల 55 తులాల వెండితో తయారు చేసిన వడ్డానం మొక్కుబడిలో భాగంగా పూజారులకు అందించి అమ్మవారికి సమర్పించి భార్యభర్తలు ఇరువురు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

## ఆదికవి మహర్షి వాల్మీకి రచనలు మానవాళికి ఆదర్శం

**ఆలూరు, మేజర్‌న్యూస్:** మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఆలూరు నియోజకవర్గంలోవాల్మీకి సంఘం నాయకులు ఎమ్మెల్యే విరుపాక్షి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గురువారం వాల్మికి జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన ఆలూరులో బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించిన గొప్ప కవి అని భారతదేశంలో కవులకు ఆదర్శంగా నిలిచారని వేటగాడిగా జీవితం ప్రారంభించిన వాల్మీకి మాహా కవిగా పేరొందారని అన్నారు.అలాగే చిప్పగిరి,హాలహర్వి మండలాల్లో వాల్మీకి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు కార్యక్రమంలో మండల కన్వీనర్ మారయ్య, వెంకటేష్ ,చిన్న ఈరన్న,వీరేష్,తిక్కస్వామి, వరుణ్,నాగప్ప తదితరులు పాల్గొన్నారు.


వాల్మీకి విగ్రాహనికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి

# రామాయణాన్ని రచించిన మహాకవి వాల్మీకి


వాల్మీకి విగ్రహానికి పూలమాల వేస్తున టీడీపీ నాయకురాలు వైకుంఠం జ్యోతి, ప్రసాద్

**ఆలూరు, మేజర్‌న్యూస్:** రామాయణ మహా కావ్యాన్ని ప్రజలకు అందించి భావి తరాలకు అన్నదమ్ముల అను బంధాన్ని చాటిచెప్పిన మహాకవి వాల్మీకి మహర్షి అని టిడిపి మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ లు అన్నారు. గురువారం ఆలూరులో వాల్మీకి జయంతి సందర్భంగా తన అనుచరులతో కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి సీతా రాముల చరిత్రను అందించిన ఘనత వాల్మీకి మహర్షిది అని అన్నారు. శ్రీరాముని జీవిత చరిత్రను ప్రపంచానికి చాటిన మహా కవి అన్నారు.వారి అడుగుజాడల్లో నడిచి ప్రపంచానికి శాంతిని అందించాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగరాజు, గోవిందు,లక్ష్మన్న,ప్రకాష్, శీనప్ప,నరసింహులు పాల్గొన్నారు.